

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
సోమవారం 22 సెప్టెంబర్ 2025 పేజీలు 8

# పాలమూరును ఎడారి కానివ్వం

- ఆల్మట్టి ఎత్తు పెంపుపై ఐక్య ఉద్యమం చేద్దాం
- మీడియా సమావేశంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, డా॥ లక్ష్మారెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో మేజర్‌న్యూస్:** ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడం వల్ల తెలంగాణ ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎడారి అవుతుందని మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, డా॥ లక్ష్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ ప్రాంతాలకు నష్టం జరిగే ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడాన్ని పార్టీలకతీతంగా అందరూ కలిసి అడ్డుకోవాలని వారు పిలుపునిచ్చారు. కృష్ణనది నీటి వాటా తేల్చకముందే ఎగువ ప్రాంతంలో 100 టిఎంసిల నీటితో లక్షన్నర ఎకరాల సాగునీటిని అందించేందుకు వీలుగా ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచుతున్నారని దీనిపై ఉమ్మడి పోరుకు సిద్ధం కావాలని వారు కోరారు. డిల్లీలో నైనా గల్లీలో నైనా పోరాడేందుకు తమ పార్టీ సిద్ధమని వారు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు తాగుసాగునీటి ఇబ్బందులు కలుగకుండా ఈ ప్రాంతం ఎడారి కాకుండా రక్షించుకుంటామన్నారు. ఈ జిల్లాకు ముఖ్యమంత్రి ఉన్నప్పటికినీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. వ్యవసాయ ఆధారిత బ్రతుకులు ఉన్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలలో రైతులు యూరియా, కరెంటు, కష్టాలు, ఎదురుర్కొంటున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించగా 90% పనులు పూర్తి అయ్యాయని అన్నారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 ఏళ్లు కావస్తున్న మిగతా 10% పనులు ఎక్కవేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉన్నదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లా ప్రజలకోసం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 200 కోట్ల రూపాయలు వెచ్చించి మాడల్ ఆసుపత్రిని నిర్మించినట్లు తెలిపారు. పాలమూరు రంగారెడ్డి పథకానికి జాతీయ హెూదా ఇవ్వకుండా పైగా ఆల్మటి డ్యాం ఎత్తు పెంచడాన్ని అరికట్టలేని బిజెపి కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు. కెసిఆర్ చేపట్టిన మిషన్ భగీరథ పథకం నిర్వహణ కూడా చేయలేని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై ప్రజలు విసుగు చెందారన్నారు. కనీసం మౌళిక వసతులు కల్పించలేని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రాంమోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ హితమే ప్రధాని మోడీ అభిమతం

## - అందరం అండగా నిలుద్దాం - ఎంపి.అరుణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దేశ హితమే ధ్యేయంగా ప్రధాని నరేంద్రమోడీ ముందుకు సాగుతున్నారని ప్రధానికి అందరం అండగా నిలవాలని పాలమూరు ఎంపి డి కే.అరుణ కోరారు.ఆదివారం సేవా పక్షోత్సవాలలో భాగంగా నారాయణపేట మండలం తిర్మలాపూర్ గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వచ్ఛ భరత్, సేవా పక్షోత్సవాలలో పాల్గొని పరిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతివార్డులో మనవంతుగా పరిసరాలపరిశుభ్రత పాటించాలనీ అన్నారు.ప్రధాని మోడీ జన్మదినం నుంచి అక్టోబర్ 2 వరకు ఈ సేవా పక్షోత్సవాలు జరుగుతాయని తెలిపారు.ఈనెల 25న దిన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి రోజున మేధావుల సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ప్రధాని మోడీ స్వస్త్ నారి శ్వాశక్త్ పరివార్ కార్యక్రమం తీసుకొచ్చార న్నారు.మహిళలు ఆరోగ్యాం గా ఉండాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్ర మం తీసుకొచ్చిందన్నారు. మహిళలు ఆరోగ్యాంగా ఉంటే నే కుటుంబం ఆరోఘ్యంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం మీ పక్క గ్రామము కోటకొండలో పరీక్షలు నిర్వహిస్తున్నారని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,ఉపాధ్యక్షుడు కంచే శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,డి.తిరుపతి రెడ్డి,మండల బిజెపి అద్యక్షులు జ్యోతి సాయి బన్న మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం

## - 29 గేట్లు తెరిచి రెండు లక్షల 20 వేల క్యూసెక్కుల నీటిని దిగువన శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల



**ధరూర్ మేజర్ న్యూస్:** కర్ణాటక మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుకుంటూ జూరాల ప్రాజెక్టుకు అతి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది. అంతే మొత్తంలో దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి 2,20,000 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుతున్నది. 29 గేట్లు తెరిచి దిగువకు 2,01,405 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 24,351 క్యూసెక్కుల నీటిని, నెట్టెంపాడు రిజర్వాయర్కు 750 క్యూసెక్కుల నీటిని బీమా లిఫ్టు 1 కు 650 క్యూసెక్కుల నీటిని, ఆవిరి రూపంలో 69 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా1030 క్యూసెక్కుల నీటిని, కుడి కాల్వ ద్వారా 580 క్యూసెక్కుల నీటిని, మొత్తం 2,28,835 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టిఎంసీలు కాగా ప్రస్తుత నీటిమట్టం 8,493 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహం

- క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి పేరు తేవాలి
- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి
- వనపర్తి జిల్లా విద్యతోపాటు క్రీడలకు పెద్దపీట
- స్పోర్ట్స్ స్కూల్ మంజూరు, క్రికెట్ స్టేడియానికి స్థలం కేటాయింపు
- ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి



**వనపర్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయిలో వారు అత్యుత్తమంగా రాణించేలా చేసేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటోదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కేశివసేనారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 11వ అంతర్ జిల్లా సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ సెపక్ తాక్రా చాంపియన్షిప్ క్రీడా పోటీలకు శివసేన రెడ్డి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రీడలకు వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస గౌడ్ అధ్యక్షత వహించారు. క్రీడలను ప్రారంభించడానికి ముందు ముఖ్య అతిథులు ప్రముఖ క్రీడాకారుడు, హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చాంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహబూబ్నగర్, ఆదిలాబాద్ జట్ల మధ్య ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో తెలంగాణలోని 10 ఉమ్మడి జిల్లాల వారీగా ఒక్కో జిల్లా నుంచి మెన్స్ ఉమెన్స్ రెండు జట్లు చొప్పున మొత్తం 20 జట్లు పాల్గొనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలో రూ.800 కోట్లు క్రీడలకు కేటాయించిందని చెప్పారు. రాష్ట్రంలో క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లేందుకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామ న్నారు. సెపక్ తాక్రా క్రీడకు సంబంధించి బాల్స్ కొనుగోలు చేసేందుకు కొంత ఇబ్బందులు ఉన్నట్లు తెలిసిందని ఇందుకు సంబంధించి అట్టి క్రీడకు సంబంధించిన అసోసియేషన్ వారు తమకు నివేదిక ఇస్తే మలేషియా నుంచి బంతుల్ని తెప్పించేందుకు తప్పనిసరిగా కృషి చేస్తామన్నారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని

మిగతా 2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

సదుపాయాలని కల్పిస్తామని, క్రీడాకారులు అత్యుత్తమంగా రాణించి మెడల్స్ తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో మైదానాలను ఏర్పాటు చేసే దిశగా కసరత్తు చేస్తోందని చెప్పారు. ఇక వనపర్తి జిల్లాకు రూపాయలు 57 కోట్లతో స్పోర్ట్స్ స్కూల్ శాంక్షన్ చేయడం జరిగిందని చెప్పారు. వచ్చే ఏడాదికి వనపర్తి లో ఇండోర్ స్టేడియం అందుబాటులోకి తెచ్చే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి వనపర్తి వారే కావడం, రాష్ట్ర క్రీడా మంత్రి కూడా ఉమ్మడి పాలమూరు జిల్లా వారే కావడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. సీఎం రేవంత్ కూడా క్రీడల పట్ల చాలా మక్కువ ఉంటుందని, ఇక్కడే చదువుకొని ఇక్కడే అనేక క్రీడల్లో పాల్గొన్నారన్నారు. క్రీడాకారులకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా హైదరాబాద్లోని క్రీడా ప్రాధికార సంస్థకు వెళ్లి కలిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేసిందని, అదేవిధంగా పెద్దమందడి, ఘనపూర్ మండలాలకు మినీ స్టేడియంలో శాంక్షన్ చేసిన సీఎంకు, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రానికి సమీపంలో 9 ఎకరాల్లో క్రికెట్ కోసం స్థలాన్ని కేటాయించినట్లు కూడా ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని విద్యార్థులు చక్కగా చదువుకోవడమే కాకుండా, కొత్తగా ఆడుకొని అన్ని రంగాల్లో రాణించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. సెపక్ తాక్రా క్రీడల్లో రాణించి ఇన్కమ్ టాక్స్ విభాగంలో ఉద్యోగాన్ని సంపాదించిన ఘనపురం అమ్మాయి నవతను ఎమ్మెల్యే అభినందించారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని అందరూ క్రీడల్లో రాణించాలని తెలిపారు. సెపక్తక్రా క్రీడల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సెపక్ థాక్రా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెక్రెటరీ పబ్బ భాస్కర్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## భారత్ పై అమెరికా కక్ష్య సాధింపు చర్య

### - హెచ్ 1బి వీసా రుసుము పెంపుపై గళం విప్పిన వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు



**రాజోలి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశమైన బోయ నాగరాజు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గారు భారతీయుల హెచ్ 1బి వీసా రుసుము పెంపు అంశంపై కార్యకర్తలతో మాట్లాడుతూ డోనాల్డ్ ట్రంప్ గారు భారతదేశంపై కక్షపూరితంగా అమెరికా దేశంలో టేక్ కంపెనీలలో అత్యధిక మొత్తంలో భారతీయులు 71% ఉద్యోగాలు చేస్తూ ఉన్నారని కక్షపూరితంగా భారతదేశాన్ని తన దారిలోకి తీసుకువచ్చేందుకు అన్యాయమైన చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచారన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల అధ్యక్షుడు బోయి నాగరాజు కొన్ని సూచనలు చేశారు భారతీయులు తమ నైపుణ్యాలను తెలివితేటలను భారతదేశానికి మాత్రమే ఉపయోగించాలని అందులో భాగంగా అబ్దుల్ కలాంను ఉదాహరణగా పేర్కొన్నారు ఆయన దేశానికి తన నైపుణ్యాన్ని ఉపయోగించి మిస్సైల్ మన్ ఆఫ్ ఇండియా గా పేరు పొందారున్నారు ఇండియాకు చెందినటువంటి వస్తువులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు విదేశీ వస్తువులను ముక్తకంఠంతో బహిష్కరించాలన్నారు అలాగే మేధావులకు విద్యావంతులకు చైతన్యవంతులు కూడా ప్రజలకు స్వదేశీ ఉద్యమం పట్ల స్వదేశీ వస్తు పట్ల చైతన్యం కలిగించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో యాకోబ్ ఏలియా జి తిక్కయ్య తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల ప్రజా ప్రతినిధులు



**దరూర్ మేజర్ న్యూస్:** నడిగడ్డ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ధరూర్ మండల ముఖ్య నాయకులు డి.ఆర్.విజయ్ కుమార్ , మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, డైరెక్టర్ నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో ఆదివారం ఎమ్మెల్యేకు వారి చేతుల మీదుగా శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం అభివృద్ధికి అశేష సేవలు అందిస్తున్నారని అలాంటి వ్యక్తి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఎన్నో పదవులు ఆదరించాలని సుఖసంతోషాలతో ఉండాలని వారు తెలిపారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ ఎంపీకలకు తరలి వెళ్లిన క్రీడాకారులు



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఈనెల 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరుగు రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీల ఎంపికలకు నారాయణపేట జిల్లా నుండి బాలబాలికలు 24 మంది, మహబూబ్ నగర్ జిల్లా నుండి బాలికలు 12 మంది మొత్తము 36 మంది బాల బాలికలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా ప్రధాన కార్యదర్శి పి ఈ టి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడాకారులు ,తరలి వెళ్లారు ఈ సందర్భంగా బి. గోపాలం మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో క్రీడా ప్రతిభను ,క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాణించి, జాతీయ క్రీడలకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. వీరికి కోచ్ లుగా ఎస్. రమేష్ కుమార్, పి ఈ టి లు ఆర్. స్వప్న,,నారాయణపేటపి ఈ టి స్వప్న, అనూష, శ్రీజ, దివ్య ,ప్రవీణ వ్యవహరిస్తానని బి.గోపాలం తెలిపారు.

## అయ్యపురెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ శిక్షకుడికి సన్మానం చేసిన:సీఐ కృష్ణయ్య



**వనపర్తి టౌన్ మేజర్న్యూస్:** 38 మందికి టీషర్ట్ మరియు షార్ట్ అందిస్తామని ఫౌండేషన్ వారు ప్రకటన కష్టపడి అందరూ ఉద్యోగం సాధించాలని తెలిపిన సీఐ కృష్ణయ్య వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్మీ అగ్నివీర్ దేహదారుఢ్య పరీక్షల కోసం 38 మందికి ఉచితంగా శిక్షణ ఇస్తున్న రిటైర్డ్ ఆర్మీ జవాన్ మరియు ప్రస్తుత యూనియన్ బ్యాంక్ క్యాషియర్ గబ్బర్సింగ్ సేవలను అభినందించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువా తో సన్మానించడం జరిగింది. ఇతను గతంలో కూడా 4 బ్యాచ్లకు శిక్షణ ఇచ్చి అనేక మందిని దేశ సేవకు పంపడం గర్వమని అందరూ కొనియాడారు.అలాగే ఇక్కడ శిక్షణ పొందుతున్న 38 మందికి తమవంతుగా టీషర్ట్ మరియు షార్ట్లు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇస్తామని ప్రకటించారు. వనపర్తి సీఐ కృష్ణయ్య, చిన్నంబావి ఎస్సై జగన్, వివిధ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీరామ కొండ క్షేత్రం



**కోయిల్కొండ మేజర్ న్యూస్:** ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీరామకొండ పై వెలిసిన స్వయంభు శ్రీరామ పాదాన్ని భక్తులు దర్శించుకోవడంతో శ్రీరామ క్షేత్రం కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచి భక్తులు కోనేరులో స్నానమాచరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా కొండపై వెలిసిన వనమూలికలు భక్తులు తమ వెంట తీసుకు వెళ్లడం జరిగింది. ఆదివారం అమావాస్య రోజు శ్రీరామ పాదాన్ని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అదేవిధంగా శ్రీరామ పాదాన్ని ఆలయ కమిటీ చైర్మన్ ఎస్.రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీరామ పాదాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై తిరుపాజి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రవేట్ పాఠశాలలో నిబంధనలు తూచ్

### - పట్టించుకోని అధికారులు

### - అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మరికల్ మండలం శాఖ



**మరికల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న ప్రవేట్ పాఠశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలకు సెలవులు ఉన్నప్పటికీ అధిక తరగతి బోధనతో నిర్వహిస్తున్న పాఠశాలను సందర్శించి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మరికల్ మండలం శాఖ పేర్కొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**కోస్గి మేజర్న్యూస్:** వాహనదారులు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోస్గి ఎస్ఐ బాలరాజు అన్నారు. ఆదివారం కోస్గి పట్టణంలోని ప్రధాన రహదారిపై పోలీస్ సిబ్బంది తో కలిసి రహదారిపై నిలిపిన వాహనాలను తొలగించారు. స్థానిక బస్టాండ్లో తరుచు జరుగుతున్న దొంగతనాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఆదివారం కోస్గి పట్టణంలో సంత రోజు కావడంతో ఎక్కువ సంఖ్యలో ప్రజలు కోస్గి పట్టణానికి వస్తున్న నేపథ్యంలో విపరీతమైన ట్రాఫిక్ సమస్యలు తలేతుతున్నాయి. స్వంత వాహనాలకు రిజిస్ట్రేషన్లు కలిగి ఉండాలని, అనుమతి లేని దొంగ వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈసందర్భంగా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీ శాశ్వత భవనం కోసం స్థలం పరిశీలన చేసిన అధికారులు



**మక్తల్ మేజర్న్యూస్:** డిగ్రీకాలేజీ శాశ్వత భవనం కోసం పట్టణ కేంద్రంలోని సంత బజారులోని ఇంటిగ్రేటెడ్ వెజ్అండ్ఫిష్ మార్కెట్ను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు అధికారులు పరిశీలించారు. విద్యాశాఖఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన ఏఈనాయక్తో పాటు మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, ఏఈ నాగ శివ, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ స్థలాన్ని పరిశీలించారు. డిగ్రీ కాలేజీ భవనం కోసం పూర్తి అంచనాలు రూపొందించి, నివేదిక సిద్ధం చేయాల్సిందిగా మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. నూతన హంగులతో పూర్తి సదుపాయాలతో డిగ్రీ కాలేజీ శాశ్వత భవనం అందరికీ అందుబాటులో ఉండే విధంగా రూపొందించాలని మంత్రి ఆదేశాల మేరకు సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈస్థల పరిశీలనలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాలంబిన్ ఉమర్, ఫయాజ్, నాయకులు బోయ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం యాపదిన్నె గ్రామంలో కుమ్మరి రవి(35) కూలీపని చేసుకొని జీవిస్తున్న క్రమంలో ఆర్థిక ఇబ్బంది ఎదురవ్వడం తొ 4 నెలల క్రితం గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయనకు ఒక భార్య ముగ్గురు పిల్లలు కుటుంబ యజమాని చనిపోవటంతొ ఇల్లు పిల్లల పోషణ కష్టంగా మారిందని కుటుంబ పోషణ కష్టంగా ఉందని సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం దృష్టికి రాగా స్పందించిన టీం సభ్యులు నిన్న ఆదివారంన యాపదిన్నె గ్రామానికి వెళ్లి వారి ఇంటి దగ్గర ఆయన భార్య కుమ్మరి ఎల్లమ్మకు సామాజిక బాధ్యత టీం నాయకులు 33000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, సంజీవ్, వినోద్, బెంజమెన్, దండోరా ఆంజనేయులు, మైరాముడు, గోకారి, గ్రామస్తులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల ప్రజా ప్రతినిధులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** నడిగడ్డ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మల్దకల్ మండల ముఖ్య నాయకులు సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ నాగర్ దొడ్డి విక్రసింహారెడ్డి, మాజీ ఎంపీపీ వై సత్యారెడ్డి, రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ వై రాజారెడ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో ఆదివారం ఎమ్మెల్యేకు వారి చేతుల మీదుగా శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల నియోజకవర్గం అభివృద్ధికి అశేష సేవలు అందిస్తున్నారని అలాంటి వ్యక్తి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఎన్నో పదవులు ఆదరించాలని సుఖసంతోషాలతోఉండాలని తెలిపారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
22 సెప్టెంబర్ 2025

## వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : ఎంపి.డికె.అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలనీ పాలమూరు ఎంపి డి కే.అరుణ కోరారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో- సాయి విజయ కాలనిలోని మందార్ అబ్కారి ఇంటి నుంచి వెంకటేశ్వర స్వామి వారి వెండి ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర ను ఆమె ప్రారంబించారు. వేడుకల్లో పాల్గొని స్వామి వారికి, మాత మాణి కేశ్వరి అమ్మవారికి మంగళ హార తులు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ శోభా యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు, స్థానికులు పాల్గొని దారి పోడవునా భక్తి గీతాలు భజనలతో అలరించారు.-ఈ వేడుకల్లో భాగంగా మాత మాణిక్యగిరి భజన మండలి సభ్యులు ఆలపించిన భక్తి పాటలు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాయి. గోవిందా నామ స్మరణలతో నారాయణపేట పుర వీధులు మార్మోగాయి.

### పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం



**పాలమూరు మేజర్ న్యూస్:** ఆదివారం అమావాస్య సందర్భంగా వీరన్నపేట ఎర్రమన్ను గుట్ట దగ్గర ఉన్న పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు బాలప్ప, దేవాలయ ధర్మకర్త కంకర కృష్ణయ్య, దేవాలయ అధ్యక్షులు సత్యం,సి ఈశ్వర్, వి శీను,అంజన్ కుమార్, నారాయణ, జగపతి నాయుడు వెంకటేష్ పాల్గొన్నారు.

### కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలో మరువలేనివి : కెంచే ఉదయభాను పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షుడు



**ధన్వాడ మెజర్ న్యూస్ :** కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా 13వ వర్ధంతి ఈరోజు భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో నివాళి అర్పించినారు. ఇందులో పాల్గొన్నవారు కె ఉదయభాను. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మరియు ధన్వాడ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు మాకం సురేందర్. ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట విజయ్ కుమార్ జయప్రకాష్ కె. పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు భోగం బాలప్ప కె. బాల్రాజ్ భోగం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### శక్తి పీఠంలో నేటి నుండి శ్రీదేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**నారాయణపేటజిల్లా ప్రతినిధిమేజర్న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీసంత్ మట్ట మూల మహాసంస్థానం శక్తి పీఠంలో శ్రీదేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి ప్రారంభం కానున్నట్లు పూజ శ్రీ డాక్టర్ శాంతానంద పురోహి తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరి, శ్రీ గాయత్రీ దేవి, శ్రీ అన్నపూర్ణాదేవి, శ్రీ కాత్యాయనీ దేవి, శ్రీ లలితా త్రిపుర సుందరి, శ్రీ శాకాంబరి దేవి, శ్రీ మహాలక్ష్మి దేవి, శ్రీ సరస్వతి దేవి, శ్రీ దుర్గా దేవి, శ్రీ మహిషాసుర మర్ధిని, శ్రీరాజరాజేశ్వరి దేవిఅలంకరణలతో అమ్మవారిని అలంకరించనున్నట్లు ఆయన తెలిపారు. కాగా ప్రతిరోజు ఉట్కూరు శివానంద్ పురోహిత్, పూజ్యశ్రీ డాక్టర్ శాంతానంద పురోహిత్, బ్రహ్మశ్రీ జోషి రఘు ప్రేమా చారి, ఇరువింటి శ్రావణ్ కుమార్, బ్రహ్మశ్రీ తోటపల్లి శ్రీకాంత్ శర్మ, బ్రహ్మశ్రీ కరణం రాఘవేంద్ర చారి, బ్రహ్మశ్రీ శాస్త్రుల ప్రాణేష్ పూజారి, కార్తిక శర్మ, బ్రహ్మశ్రీ గంగాపురం పవన్ కుమార్ శర్మ, బ్రహ్మశ్రీ రాఘవేంద్ర నారాయణాచార్యులచే ప్రతిరోజు ప్రవచనకర్తలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా భక్తులు హాజరుకావాలని ఆయన కోరారు

### ప్రమాదకరంగా విద్యుత్ నియంత్రిక



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల కేంద్రంలో రోడ్డుకు సమంతరంగా విద్యుత్ నియంత్రికను ఎలాంటి రక్షణ కంచె లేకుండా ఏర్పాటు చేయడంతో ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు దగ్గరగా ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు జరుగుతాయని, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ నియంత్రిక దిమ్మె ఎత్తు పెంచి రక్షణ కంచె ఏర్పాటు చేయాలని వాహనదారులు,ప్రజలు కోరుతున్నారు

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి



**ఉప్పునుంతల, మేజర్న్యూస్:** నాగర్కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని వెల్టూర్ గ్రామంలో జరుగుతున్న 35వ సబ్ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ శిక్షణ శిబిరంకు ఆదివారం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సీతారాం గారు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యాదయ్య గౌడ్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ కొనసాగుతున్న సందర్భంగా వారు ఆటగాళ్లను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో రాణించాలంటే క్రమశిక్షణతో పాటు చదువును కూడా సమంగా కొనసాగించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో జరగనున్న టోర్నమెంట్లో నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారులు ఖచ్చితంగా ప్రథమ స్థానం సాధించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.వెల్టూర్ వంటి మారుమూల గ్రామంలో జిల్లా స్థాయి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, ఇందుకు సహకరించిన గ్రామ పెద్దలు, యువతకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వెల్టూర్ క్రీడా ప్రాంగణానికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం తరఫున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండెమోని లింగమయ్య యాదవ్, పెద్దలు బూసిరాజ్ మల్లయ్య, జిల్లా టెక్నికల్ బోర్డు సభ్యుడు శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, అసోసియేషన్ సభ్యుడు మోహన్ గౌడ్, యువకులు గుద్దటి బాలరాజు, ఉప్పరి బాలరాజు, సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాసభల ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణ

- సిపిఐ కార్యదర్శి రవీందర్
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్
- యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దేశామోని ఆంజనేయులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు గౌరెడ్డిపల్లి కామారెడ్డి పల్లి ఆలేరు పెద్దపల్లి గట్టు రాయిపాకులో మొదలైన అన్ని గ్రామాలలో సిపిఐ జాతీయ మహాసభల ప్రారంభ సూచికగా సిపిఐ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దేశామోని ఆంజనేయులు అధ్యక్షత వహించగా సిపిఐ మండల కార్యదర్శి వేనెపల్లి రవీందర్ మరియు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ ముఖ్య నాయకులు విచ్చేసి అన్ని గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించి దేశంలో జరుగుతున్నటువంటి మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా మరియు దేశంలో సెక్యులర్ వాదుల పైన కమ్యూనిస్టుల పైన మైనారిటీల పైన దళితుల పైన బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి దాడులు ఎక్కువ అయ్యాయని దేశ భవిష్యత్తును పక్కకు పెట్టి మత ప్రాతిపదికన రాజకీయాలు నడుపుతూ పబ్బం గడుపుతున్నారు తప్ప దేశ ప్రజల అభివృద్ధి గురించి ఏనాడు ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని ఇలాంటి నిరంకుశ ప్రభుత్వాన్ని దించే వరకు కమ్యూనిస్టులు పోరాడుతారని ఈ మహాసభలు పై సమస్యల పరిష్కారం కొరకు దేశ భవిష్యత్తు గురించి చర్చించడానికి పంజాబ్ రాష్ట్రం చండీగర్ వేదికగా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిచ్చయ్య సీత్తయ్య పార్వతలు గొడుగు విష్ణు బుగ్గ స్వామి బిచ్చయ్య నరేందర్ రెడ్డి శేఖర్ రెడ్డి బంగారయ్య రాములు తదితరులు పాల్గొన్నారు

## పండుగ పేరుతో ప్రజలను దోచుకుంటున్న తెలంగాణ ఆర్టీసీ



**ఐజ మేజర్ న్యూస్ :** పండుగ పేరుతో బస్ చార్జీలు పెంచడం రేవంత్ రెడ్డి సర్కార్కు సిగ్గుచేటు అని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. ఆదివారం ఐజ పట్టణ పరిధిలో మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ ప్రజా దోపిడీ పాలన, నయవంచన పాలన అని బస్సులకు స్పెషల్ స్టిక్కర్లు అతికించి అధిక చార్జీలు వసూలు చేస్తున్న ఆర్టీసీ దుర్మార్గం అయిన చర్య చేస్తుంది అని అన్నారు. ప్రజలకు పండగ సంతోషాన్ని లేకుండా చేయడమే ప్రజాపాలననా పండుగ వస్తే చాలు ఆర్టీసీ బస్సు చార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గుచేటు అని అన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా పండగ స్పెషల్ బోర్డుగా తగిలించి దసరా బతుకమ్మ లకు ప్రత్యేక బస్సుల పేరుతో అదనంగా 50% అధిక చార్జీలు వసూలు చేయడం నిజంగానే ప్రజా దోపిడీ అని అన్నారు. అన్ని ఆర్టీసీ బస్సుల టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ దసరా పండుగ సమయాల్లో స్వంత ఊళ్ళో కి వెళ్లే ప్రయాణికుల దగ్గర నుండి ముక్కుపిండి చార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని, అదనపు చార్జీలతో ప్రజలకు పెను భారం పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ దసరా పండుగ సంతోషం లేకుండా చేయడమే ప్రజాపాలననా? ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి అని వాపోయారు.

## రాయిచెడు గ్రామంలో వీధిలైట్లు లేక బిజెపి వినూత్న నిరసన



**ఉప్పునుంతల, మేజర్న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని రాయిచెడు గ్రామంలో వీధిలైట్లు లేకపోవడంతో బిజెపి కార్యకర్తలు ఆదివారం వినూత్న నిరసన చేపట్టారు. గ్రామ అధ్యక్షుడు సొంట రవి ఆధ్వర్యంలో కార్యకర్తలు మట్టి కుండ పట్టుకొని భిక్షాటన చేస్తూ గ్రామంలోని పలు వీధి వాడలలో తిరుగుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మొగిలి అంజి మాట్లాడుతూ %-% "గ్రామంలో నెలలుగా వీధిలైట్లు లేక చిమ్మచీకట్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల కారణంగా వీధి వాడలలో చెత్త పేరుకుపోతోంది. కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయలేని ప్రభుత్వం ప్రజల సమస్యలను విస్మరిస్తోంది" అని మండిపడ్డారు.అలాగే వర్షాకాలంలో విషపురుగులు, తేళు విస్తరిస్తున్నందున ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని, తక్షణమే అధికారులు స్పందించి గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో ప్రజల పక్షాన బిజెపి తీవ్ర ఉద్యమానికి దిగుతుంది" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ అధ్యక్షుడు గుండమోని జగదీష్, ఎత్తపు మధు, ఇంజమూరి తిరుపతి, దామెర్ల శ్రీను, రాజేష్, శివ, బాల్రాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నడిగడ్డ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గద్వాల శాననసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని ధరూర్ మండల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఆసుపత్రి ఆవరణలో కేక్ కటింగ్ నిర్వహించి మిఠాయిలు తినిపించుకోవడం జరిగింది. ధరూర్ మండల నాయకులు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల్ నియోజకవర్గ అభివృద్ధికి అశేష సేవలు అందిస్తున్నారని అలాంటి వ్యక్తి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఎన్నో పదవులు అధిరోహించాలని సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు .కార్యక్రమంలో డి.ఆర్.విజయ్ కుమార్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బండ్ల విజయసింహారెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నర్సింలు, రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్గౌడ్, విజయభాస్కర్రెడ్డి, డి.వై.రామన్న, శ్రీరాములు, పురుషోత్తమ రెడ్డి, జాంపల్లి చెన్నయ్య, దర్శల్లి, పోలు కృష్ణ, సంజీవ్, పరశురాముడు, రఫీ, ఉసేన్, వెంకటన్న గౌడ్, అశోక్, రాజు, నర్సింహులు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## కురుమూర్తి ఆలయానికి పోటెత్తిన భక్తజనం



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్,** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు. ఆదివారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ఉదయాన్నే కురుమూర్తి కొండకు అధిక సంఖ్యలో చేరుకున్నారు. స్వామి వారిని దర్శించు కు నెందుకు వచ్చిన భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఈవో మదనేశ్వర్ రెడ్డి పాలకమండలి సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు

## రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**మహబూబ్‌నగర్ క్రీడలు మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లాఅండర్ 19 ఫుట్బాల్ సెలక్షన్స్ గవర్నమెంట్ జూని యర్ కాలేజ్ లో ఆదివారం నిర్వహించారు.45 మంది క్రీడాకారులు రావడం పాల్గొన్నారనిర్స్ జీవిఎస్ శారద తెలిపారు. ఈ నెల 25 నుండి 27 వరకు జనగాంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకుగాను 18 మంది క్రీడాకారులను ఎంపికచేశారు. సెలక్షన్ ట్రయల్స్ కి అతిథులుగా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ డాక్టర్ శారదాబాయి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు జగన్మోహన్ గౌడ్ ,వేణుగోపాల్, రమేష్ బాబు .వడన్న, భాను ప్రసాద్, మోహిన్ ,రామకృష్ణ పాల్గొన్నారు.

## ఎస్సై ఓబుల్ రెడ్డిని సన్మానించిన ఆలయ చైర్మన్ ఈవో



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ కురుమూర్తి స్వామి వారిని ఆదివారం అమావాస్య సందర్భంగా దర్శించుకునేందుకు వచ్చిన చిన్న చింతకుంట మండల నూతన ఎస్సైగా వచ్చిన ఓబుల్ రెడ్డి నీ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఈవో మహేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువా తో సన్మానించారు రాబోయే బ్రహ్మోత్సవాల గురించి ఎస్ఐ తో చర్చించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గత సంవత్సరం ఎలా జరిగిందో అదే విధంగా మీరు పోలీస్ బందోబస్తు సమకూర్చాలని వారిని కోరినారు సన్మానించిన వారిలో ధర్మకర్తల మండలి సభ్యులు భాస్కరాచారి కమలాకర్ నాగరాజు నాయకులు ఉన్నారు

## కబడ్డీలో నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురండి : బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డికె స్నిగ్ధరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సబ్‌జూనియర్ కబడి క్యాంపును జిల్లా బిజెపి అధ్యక్షుడు టి రామాంజనేయులు సందర్శించారు. క్రీడాకారులను ఉద్దేశించి రామాంజనేయులు మాట్లాడుతూ కోచ్‌ల, సీనియర్ క్రీడాకారుల సూచనలు సలహాలు తీసుకొని క్రమశిక్షణతో ఆడాలని, కబడ్డీ క్రీడాకారులకు తమవంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని అలాగే ఈనెల 25 నుంచి 28 వరకు నిజాంబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో క్రీడాకారులు నైపుణ్యాన్ని ప్రదర్శించి మొదటి స్థానం విజయం సాధించి గద్వాల జిల్లాకు మంచి పేరు తేవాలని కోరుకుంటూ కబడ్డీ క్రీడాకారులకు పాలు, అరటి పండ్లు, గుడ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ కబడ్డీ నరసింహ, ట్రెజరర్ చందు, ఈసీ మెంబర్ జిమ్ పాషా, భగత్ సేన సభ్యులు గంట పరేష్ బాబు, కోచ్‌లు బుజ్జిబాబు, శివశంకర్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష ఫలితాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన హింధు



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ హనుమన్న మనుమరాలు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య శారద దంపతుల కుమార్తె పెద్దింటి ఇందు ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి మహబూబ్ నగర్ జిల్లా %ూఎూ% మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. అదేవిధంగా రంగాపురం గ్రామం నుండి విద్యార్థినీ హిందు మొట్టమొదటి సారిగా మెడిసిన్ లో ఎంబిబీఎస్ సీట్ సాధించడం పట్ల గ్రామానికి చెందిన ఇందు తాత గారైన పెద్దింటి బ్రదర్స్,తల్లితండ్రులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌లో ఆకర్షణీయమైన ఆఫర్లు

**- ప్రతి 2వేల కొనుగోలుకు కానుకలు**

**- అవకాశాన్ని వినియోగించుకోవాలంటున్న నిర్వాహకులు**



**పాలమూరు మేజర్ న్యూస్:** పెళ్లిళ్లు, దసరా, దీపావళి పండుగలను దృష్టిలో ఉంచుకొని మహబూబ్‌నగర్ సౌత్ ఇండియా శాపింగ్ మాల్ ఆకర్షనీయ ఆఫర్లను, కానుకలు అందిస్తూ కస్టమర్లను ఆకట్టుకుంటున్నారు. గత ఎనిమిది నెలలుగా ప్రజలు జరుపుకునే సాంప్రదాయ పండుగలు, ఉత్సవాలు సందర్భంగా తనదైన శైలిలో ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తూ వినియోగదారుల ఆదరాభిమానాలకు చూరగొంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో బ్రాంచిలు ఉన్నప్పటికీ ఉమ్మడి జిల్లా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రంలోని గడియారం చౌరస్తా వద్ద 39వ బ్రాంచిని ఈ ఏడాది ఫిబ్రవరి 1 ప్రారంభించారు. సాంప్రదాయ ఆధునికతను మేళవిస్తూ సరికొత్త వస్త్ర జగత్తును సృష్టిస్తు వస్త్ర ప్రియులను ఆకర్షిస్తుంది. హైదరాబాదు వంటి దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే అన్ని రకాల వస్త్రాలు లభించడంతో కొనుగోలుదారులు అధికసంఖ్యలో తరలి వస్తున్నారు. ఈ ఏడాది మార్చి లోప్రారంభించినప్పటి నుండి పేద, మధ్య తరగతి ప్రజల కొనుగోలు చేసేందుకు వీలుగా తక్కువ ధరలకు అన్ని రకాల వస్త్రాలు అందజేస్తూ కస్టమర్లను ఆకర్శిస్తున్నారు. పెళ్లిళ్లు, శుభకర్యాలకు అవసరం ఉన్న వస్త్రాభారణాలన్ని తక్కువ ఖర్చుతో కొనుక్కునే వీలుఉందని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

**సూపర్ ధమాకా ఆఫర్స్:** పేద మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండే గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తికి అనుగుణంగా ధరలు నిర్ణయించినట్లు నిర్వాహకులు పేర్కొంటున్నారు. కొనుగోలు చేసేందుకు వచ్చిన వారికి సూపర్ ధమాకా ఆఫర్స్ తో స్పాట్ గిఫ్టులను అందజేస్తున్నారు. 2వేలు రూపాయల విలువ చేసే కొనుగోలుపై వందల్లో విలువచేసే వివిధ రకాల వస్తువులు కానుకలుగా అందజేస్తున్నారు. నాలుగువేల రూపాయలు పైగా విలువ ఉన్న కామాక్షి పట్టుచీర తో పాటు 45 రూపాయలకే ఇస్తున్నారు. 5వేల విలువచేసే పట్టుచీరతో పాటు మిక్సీ గ్రైండర్ కానుకగా ఇస్తున్నారు. మెన్స్ వేర్, కిడ్స్ వేర్, లీడింగ్ బ్రాండ్స్ పైన స్పెషల్ కాంబో ఆఫర్లు ఇస్తున్నారు. వైవిధ్య భరితమైన కానుకలు ఆఫర్లు ప్రకటించి అందజేయడం పట్ల వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి చేస్తుంది.

## ఐజ దేవ బండ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి



**ఐజ మేజర్ న్యూస్:** బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ఇన్చార్జి పార్టీ అధికారంలోకి వస్తే దేవబండ గ్రామానికి శాశ్వత బ్రిడ్జి మరియు గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేస్తానని చెప్పి ఇప్పటివరకు కనీసం ఇక్కడ ఎలా ఉంది ఏమైనది గ్రామ ప్రజలు ఎలా ఉన్నారు? అని పూర్తిగా వదిలేయడం జరిగింది, గతంలో ఓట్లకి మాత్రమే మా గ్రామానికి వచ్చిన కాంగ్రెస్ ఇంచార్జి ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు పూర్తి చేయలేదు కనీసం బ్రిడ్జి సంబంధించిన పనులు కూడా ఏమాత్రం ప్రతిపాదనలు కూడా చేయలేదు ఈ గ్రామానికి ఏ చిన్న అవసరం వచ్చినా పక్కన ఉన్న అయిజ పట్టణానికి వెళ్ళవలసి ఉంటుంది. ప్రజలు కావచ్చు రైతులు కావచ్చు ముఖ్యంగా ప్రతిరోజు 100 మంది చిన్నారులు తమ విద్యను అభ్యసించడానికి పాఠశాలలకు వెళ్ళవలసి ఉంటుంది ఏ చిన్న పాటి వర్షం వచ్చినా 10 ,15 రోజులు వాగు దాటడానికి వీలు లేక స్కూల్ బస్సులు రావడం లేదు చిన్నారులు విద్యకు దూరమవుతు న్నారు అదే విధంగా ప్రజలకు ఇలాంటి సందర్భాలలో ప్రజలకు గర్భిణీలకు వృద్ధులకు వైద్యం అవసరం వస్తే దాటడానికి ప్రాణానికి తెగించి దాటవలసి ఉంటుంది లేదా అక్కడే గ్రామంలో ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది మరి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత ప్రజలను గ్రామాలను పూర్తిగా విస్మరించినది అదేవిధంగా రైతులకు తమ పొలాలకి పట్టణానికి పొలాలకు సంబంధించిన ఎరువులు పొలం కి తీసుకుపోవాలన్న దాటడానికి వీలు లేక ఒక్కొక్క బస్తా రైతులు పొలం దగ్గరికి తీసుకపోవల్సిన దుస్థితి ఏర్పడింది మరి ఈ బ్రిడ్జి మరియు దేవబండ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ చేయాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగినది లేనిపక్షంలో భవిష్యత్తులో కచ్చితంగా పెద్ద ఎత్తున గ్రామ ప్రజల తరఫున ఎంతటి ఉద్యమానికైనా మేము సిద్ధమని ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, దేవబండ బూతు అధ్యక్షులు రామకృష్ణ, టి.నరసింహులు లక్ష్మణాచారి ఉప్పల ముదిరాజ్ శంకరన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## గుమ్మడికాయల దొంగ అంటే, భుజాలు తడుముకున్నట్టుంది కొంతమంది నాయకులకు

**- సమావేశంలో మట్లాడిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్**



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 17వ తేదీన ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో జరిగిన వివాదానికి కారణం ఎవరో గద్వాల ప్రజలందరికి తెలుసునని, అందుకేనేమో కొందరు భుజాలు తడుముకుంటున్నారని విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్. ప్రశ్నించారు. గద్వాలనియోజకవర్గంలో ఈమధ్య కాలంలో కొంతమంది నాయకులు ఒక పార్టీతో తాళి కట్టించుకుని, పక్క పార్టీలో సంసారం చేసే వారిని ఏమనాలని..? అది మీకే వదిలేస్తున్నామని...! అభివృద్ధి కోసమే పార్టీ మారినామనే మీరు, గత పదిసంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో గాడిది పళ్ళు తోమినారా...? అప్పుడు సొంత పార్టీలో చేతగాని అభివృద్ధి,వలస పార్టీలో చేస్తామంటే నమ్మడానికి ప్రజలు పిచ్చోళ్ళు అనుకుంటున్నారా ఏమైన..? అభివృద్ధి అంటే,మీరు,మీ అనుచరులు సంపాదించడం కాదని.గద్వాల ప్రజల అభివృద్ధి చెందాలని.మీరు పదే పదే కలవరిస్తున్న వలస నాయకులు,అలంపూర్ నాయకులు అని చెత్త మాటలు మాట్లాడే వారు గతంలో మీరు,మీ నాయకుడు ఏ ప్రాంత నాయకుల మోచేతి నీళ్లు తాగినారో గుర్తు చేసుకోవాలని,గతంలో మీ నాయకుడు పక్క మండలంలో పోటీ చేసిన విషయం మర్చిపోయారా..? గత అసెంబ్లీ ఎన్నికలలో గద్వాల ప్రజల దాదాపు 90 వేల మంది తమ ఓటుతో తొడగొట్టి సరితమ్మ నాయకత్వాన్ని బలపరిచినారు అంటే అది ఆమె నాయకత్వాన్ని బలపరిచినట్టే, ఆ విషయం జీర్ణించుకోలేని మీరుఎలాగైనా సరిత ని బలహీనపరచాలని,మీరు చేయని ప్రయత్నం అంటూ లేదని,పార్టీ పేరు చెప్పుకోలేని మహా పతివ్రతలు మీరు,ఒక బిసీ బిడ్డను బీసీలు విమర్శించడానికి సిగ్గు అనిపిస్తా లేదా...? మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో మీకు చావు తప్పి కన్ను లొట్టబోయిన విషయం మరిచారా..? గద్వాల ప్రజలు అన్ని గమనిస్తున్నారని జాగ్రత్త భవిష్యత్తులో ఏ ఎన్నిక వచ్చినా మీ భరతం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, సద్దనోనిపల్లి గోపాల్, ధరూర్ రవి,అయ్యప్ప, రాముడు, బిల్డర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన ఆరగిద్ద గ్రామా విద్యార్థిని అంజలీ



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో గట్టు మండలం ఆరగిద్ద గ్రామానికి చెందిన బోయ హనుమంతు జ్యోతి దంపతుల కుమార్తె బోయ అంజలీ మహబూబ్ నగర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఎంబీబీఎస్ సీటు వచ్చినందుకు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ట్రాక్టర్ బైక్‌ను ఢీ కొట్టి వ్యక్తి మృతి : ఒకరికి గాయాలు




**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** శ్రీకురుమూర్తిస్వామి దేవస్థానంకు అమావాస్య పురస్కరించుకొని స్వామివారి దర్శించుకునేందుకు వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది మరొకరు గాయపడిన ఘటన కౌకుంట్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది స్థానిక ఎస్సైఎస్ ఓబుల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి మహబూబ్‌నగర్‌జిల్లాకేంద్రంలోనివీరన్నపేటకుచెందినబుట్ట శ్రీనివాస్ నిర్మలమ్మ దంపతులు ఇద్దరు కలిసి చిన్నచింతకుంట మండలంలోని శ్రీ కురుమూర్తిస్వామి దేవస్థానానికి స్వామివారిని దర్శనం నిమిత్తం బుట్ట శ్రీనివాసులు 44 సం.లు అతని భార్య నిర్మల ఇద్దరు కలిసి టీఎస్06 ఈ హెచ్ 1503 మోటార్ సైకిల్ పై వెళ్తుండగా తిరుమలాపూర్ గ్రామ శివారులో గూడూరు గ్రామానికి చెందిన మహమ్మద్ రహీంఅతివేగంగాఅజాగ్రత్తగా ట్రాక్టర్ టీఎస్ 06 ఎఫ్ హెచ్0737 నడిపి, మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టడంతో శ్రీనివా సులు అక్కడికక్కడే మృతి చెందాడు అతని భార్య నిర్మలకు బలమైన గా యాలు అయ్యాయి వారిని స్థానికులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని తమ్ముడు గౌరీశంకర్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు



**కృష్ణ మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు సుకన్య, శ్రీదేవిలకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా శనివారం అవార్డు అందుకున్నారు. మండలంలోని శ్రీజ్ఞాన సంగమ పాఠశా లలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ, అంకిత భావం నిబద్ధతతో విద్యార్థులకు అందించిన సేవలకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైయ్యా రు. శనివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ అవార్డు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు మా పాఠశాల ఎంపికైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ప్రామాణాలతో భోధన అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, రాబోయే రోజుల్లో మరెన్నో అత్యుత్తమ అవార్డులుఅందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**రేవల్లి మేజర్ న్యూస్ :** స్వంత గ్రామంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబనికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగం తిరుపతి రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. నాగపూర్ గ్రామానికి చెందిన ముద్దం మల్లా రెడ్డి అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధ పడుతూ మరణించడం జరిగింది. గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు ఈ విషయం నాగం తిరుపతి రెడ్డి తెలియజేసారు. అయన వెంటనే మృతుడు మల్లారెడ్డి కి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు ,అతని అంతఃక్రియల నిమిత్తం 5000 ఆర్థిక సాయంను కుటుంబ సభ్యులకు గ్రామ బి ఆర్ ఎస్ నాయకుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షులు దొడ్డి కురుమయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం,ముద్దం యాదిరెడ్డి,పి సుధాకర్ రెడ్డి,ముద్దం గోవర్ధన్ రెడ్డి, మిద్దె రాంబాబు, సురేష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**గద్వాలప్రతినిధి మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీనియర్ నాయకులు గోవిందు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను క్యాంప్‌ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డికి గోవిందు శాలువా గజమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దె గూడెం నవీన్



**కోయిలకొండ మేజర్‌న వ్యాస్:** మండల కేంద్రమైన కోయిలకొండలో ఏర్పాటు చేస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దె గూడెం నవీన్ (నాని )తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవీ నవరాత్రి ఉత్సవాలలో పోతురాజుల వేషాదరణ కోసం41,000 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు విక్రంతేజ్ గౌడ్, మందిపల్లి సతీష్, రమేష్, బాబ్జి రాజు, కురుమయ్య, శంకర్, అనిల్, నాగరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## రామకొండ స్వామిని దర్శించుకున్న బిజెపి నాయకులు



**గండీడ్ మేజర్‌న్యూస్:** కోయిలకొండ రామకొండ దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్న గండీడ్ మండలం బిజెపి నాయకులు, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా కోయిలకొండ వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలోని బసవేశ్వరుని విగ్రహం దగ్గర స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. గండీడ్ మండలం బిజెపి నాయకులు భద్రేశ్వర్, సంగమేశ్వర్, కృష్ణయ్య, రాఘవేందర్ పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం ఏర్పాటు



**కోయిల్‌కొండ మేజర్ న్యూస్:** ఆదివారము అమావాస్య సందర్భంగా శ్రీరామకొండ క్షేత్రం పైకి శ్రీ రామ పాదాన్ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు అన్నదానం మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఎస్ రవీందర్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, ప్రతిసారి ఆదివారం అమావాస్య వచ్చిందంటే వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు (మాజీసర్పంచ్) కృష్ణయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోదీపురం రవి, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య యాదవ్, శేరి వెంకటపురం మాజీ సర్పంచ్ సుందరమ్మ మోహన్ రెడ్డి, వింజమూరు మాజీసర్పంచ్ నారాయణరెడ్డి, మల్కాపూర్ మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లిన మహిళ మృతి చెందిన సంఘటన తీగలపల్లిలో చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తీగలపల్లి గ్రామానికి చెందిన గూళ్ళ పార్వతమ్మ(53)ఆదివారం తెల్లవారుజామున కాలకృత్యాలు తీర్చుకునేందుకు వాకిట్లో బాత్రూం దగ్గర క్రిందపడి మృతి చెందినట్లు పార్వతమ్మ కుమారుడు నర్సింలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## పిడుగు పడి ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు - మృతులిద్దరూ తోటి కోడళ్ళు

**మక్తల్ మేజర్ న్యూస్** పిడుగు పడి ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని గోలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం జింకబోయి మమత, జింకబోయి సుజాత తమ వ్యవసాయ పొలంలో పనిచేస్తున్న మధ్యాహ్న సమయంలో మెరుపులతో కూడిన వర్షం పడడంతో చెట్టు కిందకు వెళ్లి కూర్చున్నారు. ఈ సమయంలో చెట్టుపై పిడుగు పడి మమత అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన సుజాత ను మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాయపడిన సుజాతను కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించేందుకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు జిల్లా ఆస్పత్రికి తరలించే ఏర్పాటు చేశారు.

## ప్రేమ్‌నగర్‌లో కార్డెన్ అండ్ సెర్చ్



**పాలమూరు మేజర్‌న్యూస్:** టూటౌన్ పరిధి ప్రేమ్‌నగర్‌లో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఆదివారం ఉదయం కార్డాన్ అండ్ సెర్చ్ చేపట్టారు. అనుమానిత వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో మొత్తం 300 ఇండ్లను తనిఖీ చేశారు.192 ద్విచక్ర వాహనాలు, 16 ఆటోలు, 17 కారులు పత్రాలను తనిఖీ చేసి, సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలు మరియు 3 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా 55 ఆధార్ కార్డులు గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడంలో ప్రతి పౌరుడి సహకారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంటి ముందర, ఇంటిలోపల, కాలనీ చౌరస్తాల్లో సీసీ కెమెరాలు ఉంటే నేరనియంత్రణ సులభం అవుతుందన్నారు. దసరా పండుగ సందర్భంగా ఊర్లకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రయాణ సమయంలో, బస్సుల్లో ఎక్కేటప్పుడు%-%దిగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని దొంగలు బంగారం, నగదు, ఫోన్లు, పర్సులు దొంగిలించే అవకాశం ఉంటుందన్నారు. టూ వీలర్స్‌ను ఇంటి బయట కాకుండా ఇంట్లో పార్క్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, వుమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐలు, వన్ టౌన్, టూ టౌన్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓజీ సినిమాకు టికెట్ ధరలు పెంచొద్దు - డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్



**పాలమూరు మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీ సినిమా 25 తేదీన విడుదల అవుతున్న సందర్బంగా తెలంగాణ రాష్టంలో బినిఫిట్ షో, టికెట్ పెంచే అనుమతులు ఇవ్వకుండా చూడాలని డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ డిమాండ్‌చేశారు. మహబూబ్నగర్ పట్టణకేంద్రంలోని ఏవిడిథియేటర్ ముందు డివైఎఫ్ఐ నాయకులు ఆదివారం నిరసనవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బినిఫిట్ షోలకు అనుమతులు ఉండవని, సినిమా టికెట్స్ ధరలు పెరగవు అని గతంలో ప్రభుత్వం చెప్పి జీవో కూడా విడుదల చేసిందన్నారు. ఇప్పుడు పెద్ద హీరో అని పవన్‌కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంఅని అంటువంటి వారికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం సిగ్గు సేటు అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీఓలను తుంగలో తోక్కిందన్నారు. సినిమాటో గ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం స్పందించి అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు. శివ, జాఫర్, రమేష్, నవీన్, సాయి, ఈశ్వర్, మధు పాల్గొన్నారు.

## ఫిల్డ్‌అసిస్టెంట్ కూతురు ఏంబిబిఎస్‌కు ఎంపిక



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మానిక్యప్ప రెండవ కూతురు మంజుల ఆల్ ఇండియా నీట్ పేపర్లో ఉత్తర్ణత సాధించి నిజామాబాద్ ప్రభుత్వ వైద్యశాలలో ఏంబిబిఎస్ సీటు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బిజెపి మాజీ కౌన్సిలర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపి.అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ పవాడి నాగప్ప వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.ఆవిషయం తెలుసుకుని ఆదివారం నారాయణపేట వచ్చిన ఎంపి.అరుణ బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగు రావు నామాజీ తో కలిసి ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా డి.మల్లేష్ మాట్లాడుతు నాగప్ప దశదిన ఖర్మ సోమవారం జరుగుతుం దనీ అందరూ పాల్గొనాలని కోరారు.

## కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఆదివారం బతుకమ్మ వేడుకల్లో వివిధ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా పౌర సరఫరాల శాఖ,ఉపాధి కల్పన శాఖ,డిస్ట్రిక్ట్ ఇన్ఫర్ మెటిక్స్ శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖకు చెందిన మహిళా ఉద్యోగులు బతుకమ్మ పాటలకు పాడుతూ బతుకమ్మ ఆడడం జరిగింది నేడు పిల్లల మర్రిలో బతుకమ్మ వేడుకలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం పిల్లల మర్రి లో నేడు జిల్లా యంత్రాంగం తరపున ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొంటారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో వివిధ పర్యాటక ప్రదేశాల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించాలని షెడ్యూల్ ప్రకటించి నేడు పిల్లల మర్రి పర్యాటక కేంద్రం లో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపి.డికె అరుణ



**నారాయణపేట మేజర్న్యూస్:** ప్రభుత్వ పతకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలమూరు ఎంపి డికే అరుణ అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ముగ్గురికి ఆమె సిఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.నారాయణపేట మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన భీంశప్ప కు 23వేల5వందలు, కొల్లంపల్లి కి చెందిన అనంతమ్మ కు 22వేల5వందలు,ఉత్కూర్ మండలం పెద్దపోర్ల కు చెందిన సాయమ్మ కు9వేల చెక్కులను పంపిణీ చేశారు. ఎంపి.అరుణ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తమకు సి ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు సహకరించి అందజేసిన ఎంపికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతాంగ్ పాండు రెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, ఉపాధ్యక్షుడు కెన్చే శ్రీనివాసులు,బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, సీనియర్ నాయకుడు రఘువీర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, డి.తిరుపతి రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**మక్తల్ మేజర్న్యూస్:** విజయ దశమి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని నల్లజానమ్మ ఆలయంతో పాటు వెంకటేశ్వర స్వామి ఆలయం, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఉత్సవాల ఏర్పాట్లను మున్సిపల్ శాఖ అధికారులు పరిశీలించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం శుభ్రం చేసి, రహదారిని పూర్తిగా శుభ్రంగా ఉంచి భక్తులకు పూర్తిగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టారు. నవరాత్రి ఉత్సవాలు జరిగే అన్ని రోజులపాటు పూర్తిగా పారిశుద్ధ పర్యవేక్షణను ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిసరాలను శుభ్రంగా ఉంచే బాధ్యత మున్సిపల్ సిబ్బందిదే అని తెలిపారు. ఏర్పాట్లను పర్యవేక్షించిన వారిలో మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, ఏఈ నాగ శివ, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ ఉన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** పరిపాలనకు సంబంధించి జిల్లా అధికారులందరితో సోమవారం ఉదయం 11.30 గంటలకు సమీక్షా సమావేశం ఉన్నందున సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారం కోసం అర్జీలు తీసుకుని ఎవరూ కలెక్టరేట్కు రావొద్దని కోరారు.

# అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు

**- మైనింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే మట్టి మాఫియా**








**నర్వ మేజర్ న్యూస్:** అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న టిప్పర్లను నర్వ మండలంలోని లంకాల గ్రామస్తులు ఆదివారం ఉదయం గ్రామంలో అడ్డుకున్నారు. అనుమతి లేకుండా అక్రమ మట్టి రవాణా రెండు రోజులుగా టిప్పర్లతో మట్టిని తరలించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. మట్టిని తరలిస్తున్న టిప్పర్ ను పోలీసులకు సమాచారం ఇచ్చి పట్టించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ లంకాల గ్రామ శివారులో గల సంగంబండ %ణ%-14 కెనాల్ నుండి మట్టినీ జేసీబీ యజమానులు కుమ్మక్కై టిప్పర్ల సహాయంతో నర్వ మండల కేంద్రానికి ఓ ఫన్షన్ హాల్ కొరకు బెస్మెంట్కు మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, గ్రామస్తులు కనీసం ఇంటి నిర్మాణం చేపడితే మట్టి దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే మట్టి మాఫియా ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్న జేసీబీ, టిప్పర్ యజమానుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం లంకాల గ్రామ ప్రజలు 100 కు డయల్ చేయగా నర్వ పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్న టిప్పర్ల ను పోలీస్ స్టేషన్ కు తరలించరు. భారత్ బెంజ్ ఉప్పర్ల ద్వారా జెసిబి సహాయంతో అక్రమంగా మట్టిని తరలించడంతో, వీటివల్ల గ్రామ పరిధిలో ఉన్నటువంటి రహదారి పూర్తిగా దెబ్బ తినడం, తదితర అనర్థాలు ఏర్పడుతున్నాయని, అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లంకాల గ్రామస్తులు నర్వ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

# నిరుపేదలకు ఆరుబయట మరుగుదొడ్లలే నివాసాలు





**మదనపురం మేజర్న్యూస్:** వనపర్తి జిల్లా మదనాపురం మండలం తిర్మాలయపల్లి గ్రామానికి చెందిన వడ్ల కవిత వెంకటేష్ దంపతులకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆశల పల్లకి ఎక్కించిన నాయకులు,ఆ తర్వాత చోద్యం చూస్తున్నరు. వారికి గతంలో కవేల ఇల్లు ఉండగా శిథిలావస్థలో చేరి అది కాస్త కూలిపోయింది.ఖాళీ స్థలం ఉంటేనే ఇల్లు వస్తుందనే మాటలతో శిథిలావస్థలో ఉన్న నివాసాలను కూల్చుకొని నెలల తరబడి నిరీక్షిస్తూ, ఉండాల్సిన దుస్థితి వచ్చిందని అంటున్నారు. స్పందించి గూడు గోస తీర్చాలనే డిమాండ్ చేస్తున్నారు.కాంగ్రెస్ నాయకులు కలిసి విన్నవిస్తే.. 'ఇదిగో వస్తుంది.. అదిగో వస్తుంది' అనడం తప్ప వచ్చేది లేదు, ఇచ్చేది లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రొసీడింగ్లు ఇప్పించాలని కోరుతున్నారు. కాగా,ఇందిరమ్మ కమిటీల నియామకం జరిగితేనే ఇండ్ల మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేసే వీలుంటుందని గృహనిర్మాణ సంస్థ అధికారులు చెబుతున్నారు. ఇల్లు కూల్చి ఆరుబయట బాత్రూం మరుగుదొడ్డి లో ఉంటూ వంట చేసుకుని ఎదురుచూస్తున్నాను.మా దగ్గర ఉన్న కొంత డబ్బుతో బేస్మెంటు గోడలు నిర్మించుకున్నాము. ఇప్పటివరకు బిల్లు రాలేదు. గతంలో నాకు గుండె ఆపరేషన్ అయింది.కూలి పనులు చేసుకుంటూ గ్రామాల్లో ఉంటున్న,నా భార్య ఇద్దరు కుమారులు ఉపాధి కోసం హైదరాబాదుకు వలస వెళ్లారు. మాది పేద కుటుంబం. ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నం. ఇండ్ల జాబితాలో పేరు వచ్చిందన్నరు. చాలా సంతోషమనిపించింది. ఖాళీ స్థలం చూపిస్తేనే ఇల్లు మంజూరైతదని అధికారులు అన్నరు. ఊళ్లో చాలా మంది పాత ఇంటిని తీసేస్తున్నరని తెలిసి మా ఇంటిని కూల్చుకున్నం. నెలలు గడుస్తున్న బిల్లు ఇయ్యలే. ఆరుబయట బాత్రూం మరుగుదొడ్డి ఉంటున్న. నాయకులు, సార్లు వచ్చి ఫొటోలు తీసుకొని పోవుడు తప్ప శాంక్షన్ మాత్రం అయితలేదు కనుక మాకు ఇంటి బిల్లు ఇప్పించాలని కోరుతున్నాము .

## ఊట్కూర్ పెద్ద చెరువు అభివృద్ధికి భూ సర్వే



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ఊట్కూర్ మండలంలోని పెద్ద చెరువు అభివృద్ధి దిశగా ఇరిగేషన్ అధికారులు కీలక అడుగు వేశారు. చెరువు నిల్వ సామర్థ్యాన్ని పెంపు చేయడానికి ఆదివారం భూ సర్వే చేపట్టారు. అధికారుల వివరాల ప్రకారం, చెరువు కట్టను బలపరుస్తూ 0.27 టిఎంసీల నీటిని నిల్వ చేసేందుకు ప్రణాళిక సిద్ధమవుతోంది. ఈచర్యలు అమలులోకి వస్తే సుమారు 16,193 ఎకరాలకు సాగునీరు అందించగలమని అధికారులు తెలిపారు. ఇప్పటికే చెరువు విస్తీర్ణం, కాలువలపై సర్వే పనులు పూర్తయ్యాయి. ప్రాజెక్టు పూర్తి అయితే ఊట్కూర్ మండలంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు సాగునీరు లభించి వ్యవసాయోత్పత్తి పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కొకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, ఉప్పునుంతల, అమ్రాబాద్
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757